ప్రజాశక్తి

సోమవారం 14 అక్టోబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ

- నేడు మద్యం దుకాణాలకు లాటరీ
- ఎక్సైజ్ స్టేషన్ల వారీగా పరిశీలకులు నియామకం
- కృష్ణాలో 123, ఎన్‌టిఆర్ జిల్లాలో 113 దుకాణాలకు ఏర్పాట్లు

హిందూ కళాశాల వద్ద లాటరీ నిర్వహణకు ఏర్పాటు చేసిన షామియానాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రయివేటు మద్యం దుకాణాల కేటాయింపుకు లాటరీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీంతో దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ నెలకొంది. కృష్ణాజిల్లాలోని 123 దుకాణాలకు మచిలీపట్నం హిందూకాలేజీ పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్‌లో, ఎన్‌టిఆర్ జిల్లాలోని 113 దుకాణాలకు విజయవాడ గురునానక్ కాలనీ ఎన్‌ఎసి కన్వెన్షన్‌లో లాటరీకి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి లాటరీ నిర్వహిస్తారు. లాటరీని పర్యవేక్షించేందుకు ఎక్సైజ్ స్టేషన్ల వారీగా జిల్లా అధికారులను పరిశీలకులుగా నియమించారు. కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. లాటరీ తగిలిన వారు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవాలి. గుర్తింపు పొందిన పాఠశాలలు, ఆలయాలకు వంద మీటర్ల తర్వాత మాత్రమే దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ నిబంధన (మిగతా 2లో)

నేడు పల్లె పండుగ

- కంకిపాడులో ప్రారంభించనున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్
- కృష్ణాజిల్లాలో 1,584 పనులకు రూ.111.68 కోట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, కంకిపాడు

గ్రామ పంచాయతీల్లో రహదారులు, డ్రెయిన్లు ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం 'పల్లె పండుగ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని కంకిపాడులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం ప్రారంభించనున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించనున్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను డిసెంబర్‌లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే బోడే ప్రసాద్, డిప్యూటీ సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్యాణం కృష్ణ శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి కామేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పది వేల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ సందీప్ పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాకు రూ.111.68 కోట్లు

పల్లె పండుగ కార్యక్రమంలో కృష్ణాజిల్లాలోని 425 గ్రామ పంచాయతీల్లో రూ.111.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 324 పనులు రూ.19.32 కోట్లు, అవనిగడ్డలో 385 పనులు రూ. 23.26 కోట్లు, పెడనలో 220 పనులు రూ.13.62 కోట్లు, గుడివాడలో 216 పనులు రూ.13.92 కోట్లు, పామర్రులో 296 పనులు రూ.16.46 కోట్లు, పెనమలూరులో 83 పనులు రూ.12.28 కోట్లు, గన్నవరంలో 60 పనులు రూ.12.75 కోట్ల అంచనాలతో చేపట్టనున్నారు. ప్రభుత్వం ఈ నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

కంకిపాడులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, అధికారులు

ఉత్సవమూర్తుల ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్ సృజన, సిపి రాజశేఖరబాబు తదితరులు

కార్మికోద్యమ నిర్మాణంలో చంద్రపాల్ కీలకపాత్ర

... వార్త 5లో

దసరా ఉత్సవాలు విజయవంతం

- పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు
- కృష్ణానదిలో నీటి ఉధృతి కారణంగా తెప్పోత్సవం రద్దు

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్

ఇంద్రకీలాద్రిపై ఈ నెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు పది రోజుల పాటు జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. చివరి రోజు శనివారం విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారంలో దుర్గమ్మ యాత్రికులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో చివరి రోజు యాగశాలలో చండీహోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో దసరా ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. దసరా పండుగను పురస్కరించుకుని యాత్రికులతో పాటు భవానీలు కూడా అధిక సంఖ్యలో తరలిరావటంతో క్యూలైన్లన్నీ కిటకిటలాడాయి. రూ.500, రూ.300, రూ.100 టిక్కెట్ల అమ్మకాలు నిలుపుదల చేశారు. అందరికీ ఉచిత దర్శనం కల్పించారు. 13వ తేదీ ఆదివారం కావడంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన భవానీలు ఒక్కసారిగా తరలిరావడంతో దుర్గగుడి పరిసర ప్రాంతాలు ఎరుపెక్కాయి. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లు కిటకిటలాడాయి.

తెప్పోత్సవం రద్దు

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా చివరి రోజు సాయంత్రం కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తెప్పోత్సవాన్ని అధికారులు రద్దు చేశారు. శనివారం మధ్యాహ్నం మూడు కొండ పైనుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం దుర్గాఘాట్‌లో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై ఉంచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ, ఆలయ ఇవో కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సన్నాహాలు

- మద్దతు ధర కామన్ రకం క్వింటా రూ. 2,300, ఏ గ్రేడ్‌కు రూ.2,320
- పౌర సరఫరాల సంస్థ కృష్ణాజిల్లా మేనేజర్ సృజన

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: రైతు సేవా కేంద్రాల (ఆర్‌ఎస్‌కె) ద్వారా ధాన్యం సేకరణకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.సృజన తెలిపారు. దీనిలో భాగంగా సేకరణకు అవసరమైన సిబ్బంది నియామకాలు చేయడంతో పాటు వారికి శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 14వ తేదీ నుంచి రైస్‌మిల్లులు, ఆర్‌ఎస్‌కెల్లో తేమ శాతం పరిశీలించే యంత్రాలు (మయచ్చర్ మిషన్) క్రమాంకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ధాన్యం రవాణా వాహనాలకు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ లేకపోవడంతో ఈ ఏడాది రైతులు తమ సమీపంలోని మిల్లులకు ధాన్యం తోలుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించిన విషయాల గురించి ఆమె

'ప్రజాశక్తి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యం ఎంత?

జవాబు: కృష్ణాజిల్లాలో 9,79, 85 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా. దీనిలో కొంత ధాన్యం స్థానిక అవసరాలు వినియోగం అవుతుంది. బిపిటి 5204 తరహా ధాన్యం బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ పోను మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాల్సి ఉంటుంది. నవంబర్ మొదటి వారం నుంచి ఆర్‌ఎస్‌కెల ద్వారా ధాన్యం సేకరణ చేస్తాం.

ప్రశ్న: ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయా?

జవాబు: కృష్ణాజిల్లాలో 153 రైస్ మిల్లులున్నాయి. 302 ఆర్‌ఎస్‌కెల ద్వారా ధాన్యం సేకరించడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఆయా ఆర్‌ఎస్‌కెల్లో ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు నమోదుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ధాన్యం నాణ్యతాప్రమాణాలను పరిశీలంచడానికి టెక్నికల్ అసిస్టెంట్లు, ధాన్యం శ్యాంపిల్స్ (మచ్చు) సేకరణకు (మిగతా 2లో)

దుర్గగుడికి పోటెత్తిన భవానీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ, విజయవాడ అర్బన్

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఈ నెల 3వ తేదీ నుండి 12వ తేదీవరకూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి మాలాధారణ చేసిన భవానీలు దుర్గమ్మ దర్శనం కోసం ఇంద్రకీలాద్రికి పోటెత్తారు. దుర్గగుడి పరిసర ప్రాంతాలు మొత్తం ఎర్రసంద్రంగా మారిపోయాయి. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లు యాత్రికులు, భవానీలతో నిండిపోయాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భవానీలు, యాత్రికులు 12, 13 తేదీలు శని, ఆదివారాలు సెలవు రోజులు కావటంతో దుర్గమ్మ దర్శనానికి పిల్లా పాపలతో తరలి రావటంతో దేవాలయ ప్రాంగణంలోని క్యూ లైన్లు అన్ని కిటకిటలాడిపోయాయి. రెండు రోజుల్లో సుమారు రెండున్నర లక్షలమందికి పైగా భవానీలు దుర్గమ్మ దర్శనం చేసుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. వివిఐపి, విఐపి అనే తేడా లేకుండా ఇంద్రకీలాద్రి చేరుకుని దుర్గమ్మను దర్శించుకునేందుకు అన్ని క్యూ లైన్లు ఉచిత దర్శనాలు కల్పించారు. రూ. 500, రూ.300 టిక్కెట్లు అమ్మకాలు నిలిపివేయటంతో పున్నమి, భవానీ ఘాట్ల నుంచి బస్సులు తిరగలేదు. ఆఖరికి దేవాలయానికి చెందిన బస్సులను కూడా పోలీసులు అనుమతించలేదు. దీంతో చాలామంది వికలాంగ భవానీలు, వృద్ధులు అనేక ఇక్కట్లకు గురయ్యారు. కొంతమంది ధైర్యం చేసి కొండ పైకి

పాకుకుంటూ వెళ్లటం కనిపించింది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, కలెక్టర్ సృజన, కమిషనర్ రాజశేఖర్ బాబు, ఇతర అధికారులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో సమానంగా భవానీమాల దీక్షధారుల సంఖ్య ఉండటంతో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంద్రకీలాద్రి దిగువన ఉన్న మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఆదివారం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నగరంలోని అనేక ప్రాంతాలలో భవానీల రాక సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంక్షలు విధించారు. వన్‌టౌన్ లోబ్రిడ్జి నుంచి ఇంద్రకీలాద్రి వరకు భవానీల రాకతో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఇటువంటి సందర్భాలలో వాహనాల రాకపోకలను నియంత్రించడంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా వినాయకుని గుడి సమీపం నుంచి ప్రారంభమయ్యే క్యూలైన్ల ద్వారా భక్తులు కొండపైకి చేరుకునే క్రమంలో వారికి అవసరమైన మంచినీరు, వేడి పాలు వంటి అవసరాలను తీర్చేందుకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు తమ సేవలను కొనసాగిస్తున్నారు. భవానీ మాలధారులకు వేగవంతమైన దర్శన భాగ్యం కోసం అవసరమైన చర్యలను కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే తీసుకుంటున్నారు. ప్రధానంగా దర్శనం చేసుకున్న భవానీలు తిరిగి వెళ్లే క్రమంలో సైతం సమస్యలు

ప్రమాదకర స్థితిలో కొండ పైకి వెళ్తున్న భవానీలు

తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కనకదుర్గ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు సైతం భక్తులతో నిండిపోయింది. శనీశ్వర స్వామి దేవాలయం పరిసర ప్రాంతాలు సైతం భవానీలతో కిక్కిరిసిపోయాయి. వీరికి అవసరమైన సదుపాయాల కల్పనలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి నేతతంలో పలువురు ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తున్నారు. భవానీ మాలధారుల రద్దీ తగ్గేవరకు కలెక్టర్, పోలీస్ కమిషనర్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచే తమ బాధ్యతలు నిర్వహించనున్నారు. భవానీ మాలధారుల రద్దీ రేపు కూడా కొనసాగనుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు.

పూర్ణాహుతి కార్యక్రమంలో దుర్గగుడి ఇఒ

చిరంజీవి సతీమణికి అమ్మవారి చిత్రపటం

క్యూలైన్లలో వేచి ఉన్న యాత్రికులు, భవానీలు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సిపి

నేడు గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-విజయవాడ

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖలకు చెందిన అధికారులు విధుల్లో ఉన్నందున ఈ నెల 14వ తేదీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి సోమవారం కార్పొరేషన్, ప్రధాన జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అమ్మవారి దర్శనానికి వచ్చే యాత్రికుల సందోహం ఎక్కువగా ఉన్నందున రద్దు చేసినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దీన్ని గమనించవలసిందిగా కోరారు.

మొదటిపేజీ తరువాయి

దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ

పాటించిన దుకాణాలకు మాత్రమే ఎక్సైజ్ అధికారులు లైసెన్స్ మంజూరు చేస్తారు.

ఆరో వంతు వెంటనే చెల్లించాలి

గెజిట్‌లో ప్రకటించిన ప్రతి ఒక్క దుకాణానికి లాటరీ ద్వారా మూడు దుకాణాలను ఎంపిక చేస్తారు. లాటరీలో దక్కించుకున్న వారు ఆ దుకాణానికి ప్రభుత్వం నిర్ధేశించిన లైసెన్స్ ఫీజులో ఆరో వంతు మొత్తాన్ని వెంటనే చెల్లించాలి. అలాగే మరో ఆరో వంతు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాలి. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆరో వంతు మొత్తాన్ని చెల్లించాలి. ఈ చెల్లింపుల్లో విఫలమైతే లాటరీలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్న వారికి దుకాణం ఏర్పాటుకు అనుమతిస్తారు.

రెండు జిల్లాల్లోనూ పెరిగిన దరఖాస్తులు

తొలుత ప్రకటించిన వాటికన్నా రెండు జిల్లాల్లోనూ మద్యం దుకాణాలకు దరఖాస్తుల సంఖ్య పెరిగింది. మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 16 దుకాణాలకు 495, బంటుమిల్లిలోని ఏడు దుకాణాలకు 183, అవనిగడ్డలో 11 దుకాణాలకు 276, గుడివాడ 19 దుకాణాలకు 298, నందివాడ 6 దుకాణాలకు 101, ఉయ్యూరు 30 దుకాణాలకు 757, గన్నవరం 23 దుకాణాలకు 472 దరఖాస్తులు వచ్చాయి. కృష్ణా జిల్లాలో మొత్తం 123 దుకాణాలకు 2,942, ఎన్‌టిఆర్ జిల్లాలోని 113 దుకాణాలకు 5,825 దరఖాస్తులు వచ్చాయని ఆయా జిల్లాల అధికారులు ప్రకటించారు. నాన్ రిఫండబుల్ ఫీజు ద్వారా కృష్ణాలో రూ.58.84 కోట్లు, ఎన్‌టిఆర్‌లో రూ.116.50 కోట్లు చొప్పున మొత్తం రూ.175.34 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది.

ధాన్యం సేకరణకు సన్నాహాలు

హెల్పర్లు నియామకాలు చేపట్టాం. రవాణా వాహనాలకు టెండర్లు ప్రక్రియ జరగుతోంది. రైస్ మిల్లర్లు, ఆర్‌ఎస్‌కెల్లో ఉన్న తేమశాతం యంత్రాల్లో ధాన్యం పరిశీలనలో హెచ్చు తగ్గులు చూపడంతో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఈ నెల 14వ తేదీ నుంచి తేమశాతం యంత్రాల క్రమాంకరం చేస్తున్నాం. గతంలో ర్యాండమైజేషన్ కారణంగా రైతులు ఆన్‌లైన్‌లో సూచించిన రైస్ మిల్లుకే ధాన్యం రవాణా చేయాల్సి ఉంది. ఈ సీజన్‌లో ర్యాండమైజేషన్ తొలగించారు. రైతులు తమకు సమీపంలోని మిల్లుకు ధాన్యం రవాణా చేసుకునే వెసులుబాటు ఏర్పడింది.

ప్రశ్న: ఈ సీజన్‌లో ధాన్యానికి మద్దతు ధర ఎంత?

జవాబు: ధాన్యంలో నిర్ధేశించిన నాణ్యతా ప్రమాణాలు ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. తేమ 17 శాతం, వ్యర్థపదార్థాలు 1 శాతం, చెత్త, తాలు 1 శాతం, చెడిపోయిన రంగుమారిన, మొలకెత్తిన, పురుగుతిన్న గింజలు 5 శాతం, పరిపక్వము కాని గింజలు 3 శాతం లోపు ఉన్న కామన్‌రకంతోపాటు అదనంగా మరో ఆరుశాతం తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు (కేళీలు) ఉన్న ఏ గ్రేడ్ ధాన్యం సేకరిస్తాం. ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉండేలా రైతులు మెరుగుపరిచి ఆర్‌ఎస్‌కెల్లో విక్రయించాలి. సాధారణ రకము(కామన్) క్వింటాలు రూ.2,300, గ్రేడ్ ఎ రకము రూ.2,320గా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. ఈ కనీస మద్దతు ధరకు రైతుల నుంచి ఆర్‌ఎస్‌కెల్లో ధాన్యం సేకరించడం జరుగుతుంది.

ప్రశ్న: గోనె సంచులు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: ఈ ఏడాది రైతులు వద్ద పండిన ధాన్యంలో స్థానిక అవసరాలకు పోను మిగిలిన మొత్తం సేకరిస్తాం. ఇందుకు రెండు కోట్ల గన్నీ బ్యాగులు అవసరం అవుతాయి. రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఆర్బీకెల్లో అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకున్నాం.

రాష్ట్రంలో కార్ స్పోర్ట్స్ ఏర్పాటుకు కృషి

- ఇండియన్ కార్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ అరిందం గోష్

మాట్లాడుతున్న గోష్

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రాలో కార్ స్పోర్ట్స్ ను గవర్నమెంట్ ఏర్పాటు చేసేదిశగా చర్యలు తీసుకుంటామని ఇండియన్ కార్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ అరిందం గోష్ తెలిపారు. ఆదివారం కలకత్తా నుండి గన్నవరం విమానాశ్రయం కు చేరుకున్న ఇండియన్ కార్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ అరిందం గోష్‌కు ఆంధ్ర మోటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రజెంటీనర్ మెర్ల వంశీ, టీమ్ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం మెర్ల వంశీ నివాసంలో మీడియాతో అరిందాం గోష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కార్ స్పోర్ట్స్ హిమాలయన్ విన్నర్ ను, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా నేషనల్ అవార్డు తీసుకున్నట్లు తెలిపారు. సుమారు 50 సంవత్సరాలుగా కార్ రేసింగ్ లో ప్రావీణ్యతతో పాటు ఎన్నో నేషనల్ అవార్డు పొందినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో కార్ స్పోర్ట్స్ ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామనీ, అమరావతికి సమీపంలో రేసింగ్ గ్రౌండ్ లను ఏర్పాటు చేసే సదుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రావడం జరిగిందన్నారు. ఇండియాలో, ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా కార్ రేసింగ్ స్పోర్ట్స్ గురించి చాలామందికి అవగాహన లేదన్నారు. దానిపై అవగాహన కల్పించేందుకు కషి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు తో కలిసి ఆంధ్రప్రదేశ్లో కార్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు స్థలం మరియు నిధులు గురించి చర్చిస్తామన్నారు. తాను అడిగితే ఎన్నో కార్పొరేట్ సంస్థలు నిధులు స్పాన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో అన్ని గేమ్స్ తో పాటు కార్ స్పోర్ట్స్ కూడా విదేశాలతో పోటీపడి నేషనల్ గేమ్స్ లో పోటీ పడేవిధంగా ఆంధ్ర నుండి యువతను తయారు చేస్తామన్నారు. అనంతరం అజ్జంపూడి గ్రామంలో మానసిక వికలాంగుల కేంద్రాన్ని గోష్ పరిశీలించారు. అల్లాపురం గ్రామంలో ఆలయ నిర్మాణానికి వంశీ 50 వేల విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెర్ల వంశీ, కంభంపాటి శశి, విజయ్ కుమార్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరం స్థానిక క్లబ్ రోడ్ లోని గంగానమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి శరన్న వరాత్రి మహొత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు, చల్లపల్లి రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఘంటసాల కష్ణ మోహన్ లు ప్రారంభించారు. ఉత్సవ కమిటీ పెద్దలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత అమ్మవారిని సీఐ ఈశ్వరరావు, ఆర్ఐ కృష్ణమోహన్‌లు దర్శించుకుని పూజలు చేశారు.

హోమియోపతి క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంస్థ రోడ్ లోని అడుసుమిల్లి సుబ్బయ్య కాంప్లెక్స్‌లో అరుణ హొమియోపతి క్లినిక్‌ను టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని బాబురావు శనివారం ప్రారంభించారు. డాక్టర్ ఈదా బేబీ అరుణ పద్మాంజలి, డాక్టర్ ఎం వెంకట చౌదరి ఆధ్వర్యంలో ఈ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, బెల్లంకొండ ఏడుకొండలు, జంగం మోహన్‌రావు, చాపరాల రాజా పాల్గొన్నారు.

హంసలదీవికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-కోడూరు : హంసలదీవి పాలకాయతిప్ప బీచ్ వద్ద ఆదివారం అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ యువ కుమార్, పాలకాయతిప్ప మెరైన్ సీఐ సురేష్ రెడ్డి ఆదివారం బీచ్ వద్దకు వచ్చిన పర్యాటకులకు సముద్రంలో స్నానాలు చేసేటప్పుడు జరిగే ప్రమాదాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఆదివారంతో దసరా సెలవులు ముగియడంతో దూర ప్రాంతాల నుంచి పర్యాటకులు ప్రత్యేక వాహనాల ద్వారా బీచ్ వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. చిన్నారులు అటవీశాఖ అధికారులు బీచ్ వద్ద ఏర్పాటుచేసిన జారుడుబల్లలు, ఊయలలో ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. తీరం వెంబడి పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు, కోడూరు పోలీసులు గస్తీ నిర్వహించారు.

గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు

ప్రజాశకి-గుడివాడ : గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా బి.శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలను చేపట్టారు. సిడిఎమ్ఏ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తు బదిలీపై గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమిషనర్ శ్రీనివాస్‌రావుకు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

తుట్టగుంట రహదారి గోతులమయం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని తుట్టగుంట రహదారి గోతలమయంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం పడిన దారి కనబడకపోవడంతో ప్రయాణం నరక ప్రాయంగా మారుతుంది. ఈ గ్రామానికి ఉన్న ఏకైక మార్గం ఇదే కావడంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామం నుండి నిరంతరం విద్యార్థులు విద్యకోసం గన్నవరం, విజయవాడ నగరానికి వెళ్ళి రావడం అనివార్యం. అదే విధంగా చిన్న చిన్న పరిశ్రమల్లో, విమానాశ్రయంలో పనిచేసే కార్మికులు ప్రతి రోజూ గన్నవరం పట్టణానికి వెళ్లి వస్తుంటారు. ఇలాంటి వారు అందరూ చీకటిలో ఈ రోడ్లపైనే ప్రయాణిస్తూ ఉంటారు. రోడ్డంతా గుంతలమయంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా ఈ రహదారిపైనే రైతులు, రైతు కూలీలు పొలం పనులకు వెళుంటారు. ముఖ్యంగా పొలాల నుంచి ధాన్యం ఇళ్లకు చేర వేసే క్రమంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమే బాధ్యత వహించి తక్షణమే రోడ్డు నిర్మాణం చేయాలని లేదా కనీసం గోతులు పూడ్చడం అయిన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గోతులమయంగా ఉన్న రోడ్డు

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : ప్రముఖ బిల్డర్ తుమ్మల గోపిచంద్ ఆధ్వర్యంలో ఆదివారం నందివాడ మండలంలోని చెదుర్తిపాడు బుడమేరు ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమూరి వెంకట్రావ్ మాట్లాడుతూ బిల్డర్ తుమ్మల గోపిచంద్ సహాయ సహకారాలతో ఆపదలో ఉన్న ముంపు బాధితులైన 170 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోల్ల వేణుగోపాల్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

గురువులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గుడివాడ : ఏరా.. ఏం చేస్తున్నావ్.. ఎలా ఉన్నావ్... ఎక్కడ ఉంటున్నావ్.. అంటూ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆద్యాంతం ఉత్సాహంగా కొనసాగింది. 20 క్రితం పదో తరగతిలో విద్యను అభ్యసించిన సహచరులు, విద్యా బోధన చేసిన గురువుల పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనానికి ఏజికె ఎం.హెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2005-06 పుర్వవిద్యార్థుల కలయిక ఆదివారం స్థానిక ఏజికె ఎంహెచ్ స్కూల్ వేదికగా నిలిచింది. విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమం ెవేసుకుంటూ ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నెతెచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడిన గురువులను సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.కార్యమ్రాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన పూర్వవిద్యార్థులను పలువురు అభినందించారు.

20 వరకు పల్లె పండుగ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు పల్లె పండగ, గ్రామపంచాయతీ వారోత్సవాలు జరుగుతాయని ఎంపీడీవో టి విజయసారథి తెలిపారు. 15వ తేదీ కుచ్చికాయలపూడి, పోలిమెట్ల, శేరి కల్వపూడి, 17వ తేదీ చిన్నగొన్నూరు, కట్టవాని చెరువు, కూరాడ, పురిటిపాడు, శరీరగుంది, 18వ తేదీ అంగలూరు, చంద్రాల, చిత్రం, పెంజెంద్ర, విన్నకోట, 19వ తేదీ గాదే పూడి,వడ్లమన్నాడు, వేమవరం, ఉలవలపూడి, 20వ తేదీ గుడ్లవల్లేరు, కవుతరం, వెణుతురు మిల్లి, డోకిపర్రు, మామిడి కోళ్ళ గ్రామాల్లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల ఇంజనీర్లు, లయన్ శాఖ అధికారులు పాల్గొనాలని కోరారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వందమందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవ భవనయిుబ ఆదివారం మధుమేహవ్యాధి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. వల్లభనేని రామకృష్ణ, నర్ర గంగాధర్ రావు, కొసరాజు పాపయ్య చౌదరిల వితరణతో 100 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గవిరినేని రజని వైద్య వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు మూల్పూరి సుధాకర్, ఎం పెరు మాళ్ళు యస్. పరంధామయ్య, సిహెచ్ బాలాజీ, జి. రామకష్ణ రావు, రాజేశ్వరరావు, జంగం మోహనరావు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో ఆలయ కమిటీ సభ్యులు

పాల ఫ్యాక్టరీలో ఉత్పత్తులు పున:ప్రారంభం

కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బుడమేరు వరదల వలన దెబ్బతిన కృష్ణా మిల్క్ యూనియన్ విజయవాడ పాల ఫ్యాక్టరీలో పాలు, పాల ఉత్పత్తుల తయారీ విజయదశమి రోజునుంచి పున:ప్రారంభించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. పాలఫ్యాక్టరీలో విజయదశమి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ బుడమేరు వరదల వల్ల విజయవాడ పాలఫ్యాక్టరీలో దాదాపు 42 రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోయిందని, ఈ విపత్కర పరిస్థితుల్లో ముందు చూపుతో నిర్మించిన ప్రాజెక్ట్ కామధేను వీరవల్లి ఫ్యాక్టరీ కృష్ణా మిల్క్ యూనియన్‌కు సంజీవనిలా మారిందని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ పాల సేకరణ ధర కిలో ఫ్యాట్‌కి రూ.220లు పెరిగిందని తెలిపారు. (లీటరుకు సుమారు రూ.16.00). పాల సేకరణ 71శాతం పెరిగి 10.33 కోట్ల లీటర్లకు చేరుకుందన్నారు. ధర వ్యత్యాసం (బోనస్) గా రూ.250 కోట్లకు పైగా చెల్లించామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బోనస్ రూ.50 కోట్లు చెల్లించామని, వార్షిక టర్నోవర్ రూ.1200 కోట్లకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎండి కొల్లి ఈశ్వరబాబు

దేవాలయాల్లో ఉత్సవాలు

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలో అన్ని గ్రామాల్లో దసరా మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు కనకదుర్గమ్మ అమ్మవారిని చిట్యాల గ్రామంలో పండగ రోజు ఊరేగించారు. చిట్యాల వెంకటేశ్వర స్వామి దేవాలయం, మక్కపేట కోదండ రామస్వామి దేవాలయం పలు దేవాలయాల్లో పండగ రోజు యాత్రికుల పూజా కార్యక్రమాలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేపట్టారు.

శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన మహాలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహా లక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో జరుగు తున్న దసరా మహోత్స వాలలో భాగంగా శనివారం విజయ దశమి సంద ర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, తొత్తడి భరత్ కుమార్, పోతిన సాంబశివరావు, కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి, మజ్జి శ్రీనివాసరావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ :

పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌లో నారీశక్తి విజయోత్సవం రెండో రోజు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. నారీశక్తి విజయోత్సవ ప్రాంగణం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళా శక్తి ధ్వనించేలా ప్రాంగణమంతా సందడి నెలకొంది. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళా రూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అబ్బుర పరచాయి. గిరిజన వేషధారణతో డప్పులతో ప్రదర్శించిన కొమ్ము నృత్యం ఆకర్షించింది. కొండల్లో, కోనల్లో జీవించే గిరిజనులు చేసే నృత్యాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించటం ప్రజలను ఆకట్టుకుంది. వివిధ పండుగల్లో పోతురాజ వేషధారణతో ప్రదర్శించే పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 15 మంది బృందం విన్యాసాలు ప్రదర్శించారు. 15 మంది జానపద డప్పు నృత్యాన్ని ప్రదర్శించారు.. వివిధ భంగిమల్లో నృత్యం చేస్తూ, పిరమిడ్ ఆకారంలో జానపద పాటలు, భక్తి పాటలు పాడుతూ ప్రజలను రంజింప చేశారు. జానపద డప్పు వాయిద్యం వాయిస్తూ ప్రజలను ఆహ్లాదపరచారు. మహిళలు ప్రదర్శించిన బోనాలు ఎంతోమందిని ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు :

తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు దసరా సెలవులు ముగింపు సందర్భంగా ఆదివారం వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించిన అనంతరం చిత్రలేఖనం, స్కిప్పింగ్ ఆట, కథలు చెప్పటం, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.పద్మావతి విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీలో, గ్రామాల్లో దసరా పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకు న్నారు. పండుగను పురష్కరిం చుకుని ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగి శాయి. ఆయా ప్రాంతాల్లోని దుర్గమ్మ విగ్రహాలను, సంప్రదాయ బద్ధంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సాగనంపారు.

పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి :, ప్రతి వ్యక్తి సేవా దృక్పథంతో కలిగా ఉండాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ ద్వారా పేద నిరుపేదలకు, వరద బాధితులకు, ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కేరళ వరద బాధితులకు కూరగాయలు, బియ్యం, నిత్యవసర వస్తువులు, సుమారు 5 లక్షలు విలువ కలిగిన వస్తువులను అందించినట్లు తెలిపారు. ఇటీవల విజయవాడలో వరద బాధితులకు పండ్లు, కూరగాయలు, మంచినీళ్ల క్యాన్లు అందించామన్నారు. ఈ సేవా ట్రస్ట్‌కు తన కుమార్తె, అల్లుడు రవితేజ, ఝాన్సీలు రూ.10 లక్షలు విరాళంగా అందించారన్నారు.

విరాళం ఇచ్చిన దాతలు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం 2000-2001 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉల్లాసంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తాము విద్యను అభ్యసించిన పాఠశాలకు వసతులును కల్పించేందుకు కాను తమ వంతు సాయం అందిస్తామని హెచ్‌ఎంకు తెలిపినట్లు పూర్వవిద్యార్థులు చెప్పారు.

16 మద్యం షాపులకు 903 దరఖాస్తులు

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చందర్లపాడు, పెనుగంచిప్రోలు నందిగామ (టౌన్) 3 మండలాలు కలిపి 16 షాపులకు గాను 903 దరఖాస్తులు వచ్చాయని నందిగామ ఎక్సైజ్ సిఐ బంగారు రాజు ఆదివారం తెలిపారు. నాన్ రిఫండబుల్ ద్వారా ప్రభుత్వానికి 18 కోట్ల ఆదాయం సమకూరగా అత్యధికంగా పెనుగంచిప్రోలు మండలం 5 షాపులకు గాను 436 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ బంగారు రాజు వెల్లడించారు. వీరులపాడు, కంచికచర్ల మండలాల ఎక్సైజ్ పరిధిలో 7 షాపులు 314 అప్లికేషన్లు, వీరులపాడు మండలంలో 2 షాపులకు 111 దరఖాస్తులు కంచికచర్ల 5 షాపులకు 203 దరఖాస్తులకు గానూ నాన్ రిఫండ బుల్ ద్వారా ప్రభుత్వానికి 6 కోట్ల 28 లక్షలు వచ్చినట్లుగా ఎక్సైజ్ సిఐ తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

కళ్ళె లలిత జ్ఞాపకార్థం అజిత్‌సింగ్‌నగర్ రైతుబజార్ సమీపంలో కళ్లే లలిత వీధిలో ప్రముఖ వ్యాపారవేత్త కళ్లే నాగేశ్వరరావు అన్నదానం నిర్వహించారు. అనంతరం 500 మందికి ఆత్మీయ విందు ఇచ్చారు. సందర్భంగా కళ్లే నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులోను ప్రతి నెల 12వ తేదీ అన్న సంతర్పణ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని తెలిపారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతిచెందగా మరొకరు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వత్సవాయి గ్రామానికి చెందిన వనం వెంకటేశ్వరావు (30) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జగ్గయ్యపేట నుండి వస్తుండగా చిట్యాల ఆర్‌సిఎం చర్చి సమీపంలోకి రాగానే బొడ్రాయి వైపు నుంచి బైక్‌పై వస్తున్న వ్యక్తి స్పీడ్‌గా రావడంతో రెండు బైకులు అదుపు తప్పి ఢీకొన్నాయి. ఈ ఘటనలో వెంకటేశ్వరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికోద్యమ నిర్మాణంలో చంద్రపాల్ కీలక పాత్ర

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు

టి.చంద్రపాల్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విశాల కార్మికోద్యమ నిర్మాణంలో చంద్రపాల్ కీలక పాత్ర వహించారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు అన్నారు. ఎల్ఐసిలో వివిధ హొదాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన టి.చంద్రపాల్ ఉద్యోగ విరమణ అభినందన సభ ఆదివారం స్థానిక ప్రైవేట్ పంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్. నరసింగరావు మాట్లాడుతూ ఎల్ఐసిలో 29 సంవత్సరాలు ఉద్యోగ భాద్యతలు నిర్వహించి, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ సెక్రటరీగా ఉద్యోగుల పోరాటాలకు నాయకత్వం వహించిన టి. చంద్రపాల్ విశాల కార్మికొద్యమ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారన్నారు. ఎంఎల్సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలలో ప్రోగ్రెస్సీవ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆభర్థుల గెలుపుకు చంద్రపాల్ విశేష కషి చేశారని కొనియాడారన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు వై.వేంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ఉద్యమం లో చంద్రపాల్ పోరాట కషి కి అభినందనియమన్నారు. ఎల్ఐ సి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి. సుధాకర్ బాబు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎల్ఐసికి సేవలు అందించిన చంద్ర పాల్ వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎల్ఐసి యూనియన్ సౌత్ సెంట్రల్ జోనల్ ఫెడరేషన్ నాయకులు జి. తిరుపతయ్య మాట్లాడుతూ యూనియన్ పిలుపుల అమలులో యూనియన్‌ను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయడంలో చంద్రపాల్ చేసిన కషి మరువలేనిది అని కొనియాడారు. ఐసిఇయు డివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ పదవి విరమణ అభినందన సభ లో జి.సుధాకర బాబు, బి హెచ్ వి ఎల్ రాధాకృష్ణమూర్తి, ఎస్ రఘు, కె. ఉదయలక్ష్మి, హెచ్ విఠల్ కుమార్, మాదల వెంకటేశ్వర రావు, కె. బుల్లయ్య, ఎస్ దిలీప్, ఆర్ వి. రమేష్ కుమార్, యుటిఎఫ్ నాయకులు జె లెనిన్ బాబు,ఉమా మహేశ్వరరావు, టెలికామ్,అంగన్వాడీ, పోస్టల్, బ్యాంకు, ఏజెంట్స్ యూనియన్ నాయకులు పాల్గొని చంద్ర పాల్ సేవలను కొనియాడారు.

మద్యం షాపుల లాటరీకి పరిశీలకుల నియామకం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో మద్యం షాపులకు సోమవారం ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసేందుకు ఎక్సైజ్ స్టేషన్ల వారీగా వివిధ శాఖల జిల్లా అధికారులను పరిశీలకులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 14వ తేదీ ఉదయం 8 గంటలకు స్థానిక హిందూ కళాశాల పీజీ సెంటర్, ఎంబీఏ బ్లాక్‌లో జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్ల వారీగా 8 కౌంటర్లు ఏర్పాటు చేసి, ఒక్కొక్క కౌంటర్ కు పరిశీలకులను నియమించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వేలం పాటల నిర్వహణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా పటిష్టవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.మచిలీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్-1 కు పరిశీలకులుగా జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎం ఫణి ధూర్జటి, బంటుమిల్లి ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 2 కు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, అవనిగడ్డ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 3 కు జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, మొవ్వ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్ 4- కు మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ బి.మురళి కిషోర్, గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 5 కు మార్కెటింగ్ ఏడి ఎల్. నిత్యానందం, నందివాడ ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 6 కు వయోజన విద్య ఉపసంచాలకులు బేగ్, ఉయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 7 కు మెప్మా పిడి వెంకటనారాయణ, గన్నవరం ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ నెంబర్- 8 కు జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు షేక్ లను పరిశీలకులుగా కలెక్టర్ నియమించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి : బుద్ధప్రసాద్



మాట్లాడుతున్న అవనిగడ్డ ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతుందనే విశ్వాసం ఉందని అవనిగడ్డ శాసనమండలి మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉపాధి నిధులు రూ.85.70 లక్షలతో 1500 మీటర్ల పొడవైన 17 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. గ్రామంలో మండవ రమాదేవి, మండవ ఝాన్సీలక్ష్మి, వేములపల్లి శ్రీనివాసరావు, మండవ ఝాన్సీలక్ష్మి, వేములపల్లి రాఘవేంద్రరావు పునర్నిర్మించిన వాటర్ ప్లాంటును బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాల్లో ప్రభుత్వం నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల వచ్చిన వరదలు దష్టిలో ఉంచుకుని రాబోయే విపత్తులు ఎదుర్కొనేందుకు కష్ణానది కరకట్టల ఎత్తు పెంచేందుకు ప్రభుత్వం కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, గ్రామ ప్రముఖులు వేములపల్లి రాఘవేంద్రరావు, సర్పంచులు నడకుదుటి ఆదిలక్ష్మి,

గన్నవరం-ఆగిరిపల్లి రోడ్డు ధ్వంసం

ప్రజాశక్తి-గన్నవరం : భారీ లోడు లారీల దెబ్బకు గన్నవరం నుండి ఆగిరిపల్లి వెళ్లే తారు రోడ్డు ధ్వంసం అవుతోంది. రోడ్డంతా కంగిపోతోంది. గోతులు పడి ప్రమాదకరంగా మారింది. కోట్ల రూపాయలు వధా అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల భారిన పడుతున్నారు. పోలీసులు ఈ రోడ్డుపై భా రీ వాహనాలు నిషేధించడమైందని, అతిక్రమిస్తే రూ.1000 జరిమానా అని బోర్డు పెట్టారు. అయితే భారీ లోడు లారీలు వెళ్లడం మాత్రం ఆగలేదు. తారు రోడ్డంతా పాడైపోయి గోతులు పడుతుంది. నాలుగు క్రితం కోట్ల రూపాయలతో ఈరోడ్డు పోశారు. గన్నవరం నుండి తోటపల్లి వరకు కొత్తగా తారు రోడ్డు వేశారు. అయితే మట్టి, గ్రావెల్ తో భారీ లోడు లారీలు వెళ్లడంతో రోడ్డంతా కుంగిపోయింది. మధ్యలో దిబ్బలు పెరగడంతో వాటికి తగిలి ద్విచక్రవాహనాలు పడుతున్నాయి. లారీలు తాకిడికి రోడ్డు లేచిపోయి గోతులు పడింది. వర్షాలకు గోతులు పెద్దవిగా మారి ప్రాణాంతకంగా తయారయ్యాయి. రాత్రిళ్లు వాహన చోదకులు గోతుల్లో పడి ఆసుపత్రి పాలవుతున్నారు. కోట్లతో నిర్మించిన రోడ్డు పనికి రాకుండా పోయిందని జనాలు చెబుతున్నారు. రోడ్డంతా దెబ్బతిన్న తర్వాత పోలీసులతో కలిసి భారీ లోడు లారీలు నిషేధమని బోర్డులు పెట్టడం చూసి జనాలు విస్తుపోతున్నారు. పోలీసులు బోర్డులు పెట్టినా పట్టించుకో కుండాభారీ లోడుతో లారీలు వెళ్తూనే ఉన్నాయి. లారీ 40 టన్నుల నుండి 50 టన్నులు లోడుతో ఈరోడ్డుపై వెళ్తున్నాయి. దీంతో రోడ్డంతా కుంగిపోతుందని చెప్పారు. బిబి గూడెం, గొల్లనపల్లి దిగువున రోడ్డంతా ధ్వంసమైంది. ఇటీవల బీబీ గూడెం వద్ద గోతుల్లో కంకర పోసి వదిలేశారు. మళ్లీ గోతులు షారా మామూలే అన్న పరిస్థితి ఏర్పడింది. అధికారులు పట్టించుకోకుంటే తారు రోడ్డు దేనికి పనికి రాకుండా పోతుందని చెబుతున్నారు.

తక్షణమే తారు రోడ్డు నిర్మించాలి.

నల్లూరి ధర్మారావు, సిపిఎం నాయకులు

గన్నవరం నుంచి గొల్లనపల్లి మీదుగా ఆగిరిపల్లి వెళ్లే రోడ్డును తారు రోడ్డుగా నిర్మించాలి. భారీ లోడు లారీల వల్ల రోడ్డంతా దెబ్బతింది. బిబి గూడెం వద్ద గోతుల్లో కంకర పోసి వదిలేశారు. వర్షాలకు మళ్లీ కంకర లేచిపోయి బూతులు క్షరామాములే అన్నట్లుగా తయారయ్యాయి. వీటిల్లో ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. ఇప్పటికైనా తారు రోడ్డు నిర్మాణం చేయాలి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కొండలమ్మ దేవస్థానంలో ముగిసిన శరన్నవరాత్రుల ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శరన్నవరాత్రుల ఉత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు విజయదశమి మహాపర్వదినం సందర్భముగా శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం ప్రాతఃకాలర్చన, ఉదయం నుండి శ్రీ అమ్మవారికి సహస్రకుంకుమార్చన సమస్త విజయ ప్రాప్తికి శ్రీ లలితా రుద్ర హవనములు మహాపూర్ణాహుతి జరిగినవి. మద్యాహ్నం శ్రీ రాధాకష్ణ భక్త సమాజం చింతలమాడ , మురళీకష్ణ భక్త సమాజం తరకటూరు వారిచే భజనా కార్యక్రమాలు జరిగాయి. రాత్రి శ్రీ బాల సరస్వతి నాట్య మండలి చిన్నాపురం వారిచే దేవనర్తకి నాటకం నుండి భవానీ దేవ నర్తకి సీను ప్రదర్శనలు చేశారు. అమ్మవారి దర్శనార్ధం కష్ణా జిల్లా ఏఎస్పిఎస్వి డి ప్రసాద్ , గుడివాడ డి.ఎస్.పి అబ్దుల్ సుభాని, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు వల్లభనేని బాబూరావు లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు కలెక్టరేట్లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

అంకితభావంతో పనిచేసిన వారికే గుర్తింపు

ప్రజాశక్తి-గన్నవరం : అంకితభావంతో పనిచేసిన వారికి ఏ రంగంలోనైనా గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నూజివీడు ఎంపీడీవో గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఏంజెల్ విజయ్ కుమార్ అభినందన కార్యక్రమం చిన్న అవుటపల్లి ఎస్ఎల్వి హైట్స్‌లో ఆదివారం జరిగింది. విజయ్ కుమార్ దంపతులను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి లక్ష్మీ రోడ్ లైన్స్ అధినేత ఏ ఎస్ పి రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ తుమ్మల చిన్న, ఎంపిటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు,వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విజయకుమార్ దంపతులను సన్మానిస్తున్న స్నేహితులు

మనస్తాపంతో వైసిపి కార్యకర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మనస్తాపంతో వైసిపి కార్యకర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. పట్టణంలోని నాగమయ్య బజారులో టిడిపికి చెందిన కొందరు వారి ఇంటి దగ్గర ఉన్న కరెంటు స్తంభాన్ని తీసి వైసిపి కార్యకర్త గుగ్గిళ్ల శ్రీను (35) ఇంటి ముందు వేశారు. దాన్ని తొలగించాలని శ్రీను చెప్పడంతో టిడిపికి చెందిన కొందరు వాదనకు దిగారు. దీంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. వెంటనే శ్రీనును స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే శ్రీను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుని కుటుంబాన్ని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్న పరామర్శించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన వైసిపి కార్యకర్త గుగ్గిళ్ల శ్రీను కుటుంబాన్ని ఆదివారం వైసిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్న పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబానికి చెందిన గుగ్గిళ్ళ శ్రీను మృతికి కారణమైన అధికార పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబ సభ్యుల్ని ఆదుకోవాలని కోరారు. తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక టిడిపి నాయకులు గుగ్గిళ్ళ శ్రీనును మానసిక ఒత్తిళ్లకు గురిచేయడం వల్ల తను ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, వర్క్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుబేరు, వత్సవాయి ఎంపిపి రమాదేవి, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, జడ్పిటిసిలు వుట్లా నాగమణి, ఏసుపోగు దేవ మణి, ఎంపీటీసీ కాకాని స్రవంతి, సర్పంచ్ పరమయ్య, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబురి రవి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - నందిగామ : ఉస్తేపల్లి వద్ద ఇసుక ట్రాక్టర్ను పోలీసులు పట్టుకున్నారు. కాసరా బాద వద్ద కృష్ణా నది నుండి ఇసు కను అక్రమంగా రవాణా చేస్తుం డగా పోలీసులు ఉస్తేపల్లి వద్ద ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఒక వ్యక్తిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. మండలంలో ఇసుకను అక్రమ రవాణా చేస్తే వాల్టా కేసులు నమోదు చేస్తామని నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్ హెచ్చరిక జారీ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు కూడా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఇసుక అక్రమ రవాణాలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదని తెలిపారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలం మున్నలూరులో కృష్ణా నది నుండి మొగులూరు గ్రామానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను కంచికచర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణానది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు కంచికచర్ల ఎస్ఐ బి.రాజు ఆదివారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎపి 39 డబ్ల్యూ 7276 నెంబరు గల ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. డ్రైవర్‌ను అదుపులో తీసుకొని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నందిగామలో...

కంచికచర్లలో...

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి - నందిగామ : ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపులో భాగంగా నందిగామ సిఐటియు కార్యాలయంలో ఆదివారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పనిచేయించి పథకాలు కొనసాగించాలని కోరారు. వరదల వల్ల ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు భృతి చెల్లించాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు సామూహిక వినతి పత్రాలు ఇవ్వటానికి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పని చేయించి పథకాలు అమలు చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేసి కార్మికులకు పని కల్పించాలని కోరారు. నిర్మాణదారులకు వెసులుబాటు కల్పించాలని, వరదల వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికుల కు సంక్షేమ బోర్డు ద్వారా నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ, అక్టోబర్ 15 ,16,17 తేదీల్లో జిల్లాల్లో ఎమ్మెల్యేలు అందరికీ సామూహిక వినతి పత్రం అందించటం జరుగుతుందన్నారు. అక్టోబర్ 20వ తేదీ లోపు పట్టణ, మండల కేంద్రాల్లో కార్మికుల అడ్డాల్లో జరిగే ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు తోట రామారావు, ఎం సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలతో నాయకులు

ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం

విజయవాడ : ప్రశ్నించే గొంతుక ప్రొఫెసర్ జి.ఎన్.సాయి బాబా సంతాప కార్యక్రమం ఆదివారం ఉదయం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక దాసరి భవనంలో నిర్వహించారు. సమాఖ్య పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ మావోయిస్టు సంబంధాలు ఉన్నాయని ఆరోపణలతో సుదీర్ఘ కాలం 9 ఏళ్ళ పాటు ఫాసిస్టు పాలక ప్రభుత్వ నిర్బంధంలో ఉన్నారన్నారు. దీంతో ఆయన అనారోగ్యంతో హైదారాబాద్‌లో వైద్యం పొందుతూ శనివారం రాత్రి మృతిచెందారని అన్నారు. అనారోగ్యం కారణంగానే ఆయనను జైలు నుండి విడుదల చేశారని ఇది ఖచ్చితంగా పాలక ప్రభుత్వ హత్యేనని అన్నారు. ఒక భగత్‌సింగ్, ఒక అల్లూరిని చంపితే ఆ ఉద్యమం అక్కడితో ఆగదని, నిర్బంధం, ఎంత ఎక్కువ జరిగితే అంతే ఎక్కువ విప్లవం, ప్రశ్నించే గొంతుకలు ఎక్కువ అవుతాయని హెచ్చరించారు. విద్యార్థి సమాఖ్య కార్యదర్శి మందగళ్ల సాయికుమార్, అరసం కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో జన్మించిన వ్యక్తి పోలియో అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఉన్నత విద్య చదువుకుని ఢిల్లీలో విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ స్థాయికి వెళ్లి అనేక మందిని మేధావులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఆయన మీద రాసిన కవితలు చదివారు. కార్యక్రమంలో టీచర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్ విద్యార్థి నాయకులు పాయెల్, సాధిక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ కోగంటి మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : రోడ్డు ప్రమాదంలో చెవిటికల్లు మాజీ సర్పంచ్ టిడిపి నేత మృతి చెందారు. చెవిటికల్లు గ్రామ మాజీ సర్పం చ్, సొసైటీ మాజీ అధ్య క్షుడు కోగంటి విష్ణు వర్ధన్ (59) కారులో ఆదివారం నందిగామ వైపు వెళ్తున్నారు. కీసర బ్రిడ్జి దాటి నందిగామ మండలం ఐతవరం సమీపంలోకి రాగానే రాంగ్ రూట్‌లో వస్తున్న భారీ టిప్పర్ కారును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారు నుజ్జునుజ్జయి కారులో ఉన్న కోగంటి విష్ణు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం నందిగామ సమీపంలో తన. స్నేహితుడి ఇంట్లో జరిగే శుభకార్యానికి విజయవాడ నుండి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కోగంటి విష్ణు తండ్రి కోగంటి చెన్నయ్య చెవిటికల్లు గ్రామ సర్పంచ్‌గా పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. ఆయన తర్వాత ఆయన కోగంటి విష్ణు రాజకీయాల్లోకి వచ్చారు.

వించిపేటలో సైకో వీరంగం

స్థానిక మహిళలపై దాడులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాతబస్తీ పంజా సెంటర్‌కి అతి సమీపంలో నైజాం గేట్ సెంటర్లో సైకో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ అలజడి సృష్టించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తెలిసిన సమాచారం మేరకు పాతబస్తీ వించిపేటలో టిఫెన్ బండి నడుపుకునే స్థానిక మహిళ సరుకుల కోసం షాప్‌కి వస్తే అక్కడ ఒక్కసారిగా ఆ మహిళపై పడి దాడికి పాల్పడ్డాడు. వెంటనే ఆ మహిళ భయంతో పరుగులు తీస్తుంటే అది గమనించిన స్థానికులు దుండగుడిని పట్టుకొని పక్కనే ఉన్న స్తంభానికి కట్టి దేహశుద్ధి చేశారు. ఇదే గ్రూఫ్‌కి సంబంధించిన మరొక వ్యక్తి అర్ధరాత్రి 2 గంటలకు అసిఫ్ అనే స్థానికునిపై అతి కిరతకంగా దాడి చేశారని పెద్దగా శబ్దంతో పక్కనే ఉన్న ఇళ్లలో నుండి మనుషులు బయటకు రావటంతో అక్కడ నుండి సైకో పరారయ్యాడు. నివాసితులు వెంటనే గాయాల పాలైన అసిఫ్‌ను దగ్గరలో ఉన్న ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి ఇంటికి పంపినట్లు స్థానికులు చెబుతున్నారు. అదే ప్రాంతంలో లోకో పైలెట్ హత్య జరిగి 24 గంటలు గడవక ముందే వెంట, వెంటనే రెండు సంఘటనలు జరగటంపై స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గంజాయి, బ్లేడ్ బ్యాచ్, మందు బాబుల ఆగడాలపై స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చెయ్యటానికి వెళితే రక్షించాల్సిన పోలీస్‌లు స్పందించటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఏమంటే ఇదే ప్రాంతంలో లోకో ఫైలట్ హత్య చేసిన సైకో, నేడు జరిగిన రెండు సంఘటనలకు ఒకే ముఠా పని అయి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. ఏదిఏమైనా ఈ విషయమై వెంటనే నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు స్పందించి టూటౌన్ పోలీసులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ ప్రాంతంలో నిత్యం నిఘా పెట్టి స్థానికులను కాపాడలని వారు కోరుకుంటున్నారు.

సైకోను ప్రశ్నిస్తున్న స్థానికులు

మహిళలకు దసరా కానుకలు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శనివారం మండలంలోని చీమలపాడు గ్రామ మహిళలకు ఎన్ఆర్ఐ లండన్ దేశానికి చెందిన బొప్పన మహినాథ్ విజయవాడ కనకదుర్గ అమ్మవారి లడ్డు ప్రసాదంతో పాటు అమ్మవారి చీరలు గాజులు పసుపు కుంకుమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు మహినాథ్ పేరుపేరునా విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ, కోలాటాల వంటి సంప్రదాయ సాంస్కృతిక కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించిన రామదూత దసరా ఉత్సవ కమిటీ, పంజా సెంటర్, స్థానిక రామాలయం సెంటర్ దసరా ఉత్సవ కమిటీల కృషిని మహీనాథ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మరీదు జమలయ్య, అన్నే రవి, మొర్ల తిరుపతిరావు ,షేక్ బాజి, బెజవాడ పూర్ణ, మేకల రామారావు, బడుగు గోవింద్, గుర్రాల నాగార్జున, కరిముల్లా, సుబాని, టైలర్ హుస్సేన్, సాదం నరసింహారావు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎన్ఆర్ఐ మహినాథ్

సౌమ్యను సన్మానిస్తున్న దృశ్యం

మసీదు ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : పరిటాల మహమ్మద్ జామియా మసీదు ఎంతో ప్రాముఖ్యత కలిగిందని, అందరూ సమిష్టిగా మసీదు పునర్నిర్మాణం ఇంత పెద్దఎత్తున చేసుకోవడం అభినందించదగ్గ విషయమని స్థానిక శాసన తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలోని మహమ్మద్ జామియా మసీదు శిథిలావస్థకు చేరుకొనడంతో, మైనారిటీ సోదరులు గ్రామస్తులు సమిష్టిగా పునర్నిర్మాణం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న మహమ్మద్ జామియా మసీదును ముస్లిం మత పెద్దలు మైనారిటీ సోదర సోదరీమణులు, కూటమినేతలతో కలసి నూతన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాజధాని పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలి

మాట్లాడుతున్న ఎం రవి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులపై వేధింపులు ఆపాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి డిమాండ్ చేశారు. సంఘం నాయకురాలు సుభవేణి అధ్యక్షతన ఆదివారం తుళ్లూరులో రాజధాని ఏరియా కార్మికుల విస్తృత సమావేశంలో రవి ప్రసంగించారు. రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలు తక్కువ, పని ఎక్కువ అని, గౌరవం తక్కువ, వేధింపులు ఎక్కువని అన్నారు. పెరుగుతున్న ధరలతో వేతనాలు సరిపోక, అవి కూడా సక్రమంగా రాక, కార్మికులు తీవ్రమైన ఆర్థిక సమస్యలతో, అప్పులతో, అర్థాకలితో జీవనం కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని గ్రామాల పారిశుధ్య కార్మికుల ను ఆప్కాసులోకి తీసుకోవాలన్నారు. రాజధాని ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు తమ ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న కార్మికులకు జీతం రూ.21 వేలు ఇవ్వాలని అన్నారు. చీటికిమాటికి కార్మికులను పని నుండితొలగిస్తామంటూ చేస్తున్న వేధింపులను ఆపాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు.గత ప్రభుత్వం కార్మికులకు నిలిపి వేసిన రాజధాని సామాజిక పెన్షన్ను పునరుద్ధ రించా లని కోరారు. రాజధానిలో భూమిలేని పేదలకు ఇస్తున్న రూ 5 వేల సామాజిక పెన్షన్ ను పారిశుధ్య కార్మికులకు కూడా ఇవ్వాలని కోరారు. అత్యవసర సమయాలలో కార్మికులు సెలవులు పెడితే నెలలో 4 ఆదివారాల జీతాన్ని కటింగ్ చేయడం అన్యాయం అని సి ఆర్ డి ఏ అధికారులు, సూపర్వైజర్లు రోజుకో కొత్త రూల్ పెడుతూ అరకొర వస్తున్న కార్మికుల జీతాలకు కన్నం పెడుతూ, కార్మికుల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు.కార్మికులపై కొందరు సూపర్వైజర్లు పాల్పడుతున్న తీవ్రమైన వేధింపులను సి ఆర్ డి ఏ అధికారులు జోక్యం చేసుకొని ఆపాలని అన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ, రాజధానిలో అభివృద్ధి పనులు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని అన్నారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇతర గ్రామాలకు కార్మికుల ను పంపించి ఇబ్బందులు పెట్టడం ఆపేయాలని కోరారు. తమిళనాడులో శ్యాంసంగ్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు సమావేశం మద్దతు తెలుపుతూ తీర్మానం చేసింది. సమావేశంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు వీర్లంకమ్మ, దుర్గ, మాలతి, విజయ కుమారి, శేషయ్య, లక్ష్మణరావు, బుజ్జి, రూతమ్మ, మధుర వాణి, సామ్రా జ్యం, దేవమాత, రత్నకుమారి,అరుణ, శివకుమారి, సామ్రాజ్యం, దేవి పాల్గొన్నారు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆదివారం వృద్ధులకు నిత్యాన్నదాన కార్యక్రమం, 3వ వార్షికోత్సవం, 111వ నేత్ర పరీక్ష శిబిరంలో ఉచిత కళ్లజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, రామనాథం పూర్ణచంద్రరావు, ఆకురాతి శంకరరావు, దీపాల సాంబ శివరావు, ఆలపాటి రాధిక, రామనాథం పరమేశ్వరరావు, రంగనాయకి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టంలోని యానాదులు కాలనీ (అంబేద్కర్ కాలనీ) లోని పేదలకు ఆదివారం ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అక్కడ ఉన్న అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టిడిపి పట్టణం అధ్యక్ష లు వల్లభనేని వెంకట్రావు. సీనియర్ నాయకులు కేలి వెంకటేశ్వరరావు. డి దాసు. ఈ పెంచలయ్య. ఏ మురళి. కె వెంకట్. కె విజయ్ బాబు. సాగర్. జి నాగేశ్వరరావు. ఎస్ కిరణ్. అమీర్. డి హరికృష్ణ. వి పద్మీరాజు. శ్రీనివాస్. కరిముల్లా. విమల్. పజిల్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

21న సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి : సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ గుంటూరులో సమకాలిన రాజకీయ పరిణామాలపై జరిగే సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్లో సిపిఎం నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో రాజకీయాలు శరవేగంగా మారు తున్నా యని చెప్పారు. ధరల పెరుగుదల గతంలో ఎన్నడూ లేని విధ ంగా ప్రజలను ఇక్కట్లు పాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశా రు. మరోపక్క మతోన్మాదం హెచ్ మీరడం పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని కోరారు. 21వ తేదీ గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యు లు బివి రాఘవులు. ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి హెచ్ బాబురావు పాల్గొంటారని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తు న పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

ముగిసిన కబడ్డీ లీగ్-2024 పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరిలో నిర్వహించిన మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు శనివారం రాత్రితో విజయవంతంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా ఫ్లైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. విజేతలకు బహుమ తులను అందజేశారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి 336 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. పురుషుల విభాగం ఫైనల్ మ్యాచ్లో కృష్ణా జట్టుపై తూర్పుగోదావరి జట్టు 15-18 తేడాతో గెలుపొందింది. ద్వితీయ స్థానంను కృష్ణా, తృతీయ స్థానంను గుంటూరు జట్టు కైవసం చేసుకున్నాయి. మహిళా విభాగం ఫైనల్ మ్యాచ్లో కృష్ణా జట్టుపై విజయనగరం జట్టు 8-31 తేడాతో గెలుపొందింది. ద్వితీయ స్థానంను కృష్ణా, తృతీయ స్థానంను చిత్తూరు జట్టు కైవసం చేసుకున్నాయి. మహిళా, పురుషుల విభాగాలలో కూడా కృష్ణా జిల్లా ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. గెలుపొందిన విజేతలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రధానం చేశారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్గా మురళీకృష్ణ యార్లగడ్డ (మార్క్రోస్) వ్యవహరించారు. బహుమతులు అందజేసిన సభలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్న ప్రతిసారి తమ నైపుణ్యాలను పెంచుకోవాలని తెలిపారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ప్రతి సంవత్సరం వివిధ రకాల టోర్నమెంట్స్ను నిర్వహించ డంతో పాటు తాడేపల్లి, మంగళగిరి టౌన్ లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని చెప్పారు. మంగళగిరిని క్రీడా హబ్గా చేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కారులు రాణించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు.

క్వారీలో కార్మికులకు పనులు కల్పించాలి

మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ప్రాతూరు ఇసుక క్వారీని తెరిపించి, కార్మికులకు పనులు కల్పించాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. ఆదివారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం ప్రాతూరు గ్రామ శాఖ మహాసభ సిపిఎం నాయకులు దోకిపర్తి కోటయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభలో శివశంకరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో నూతన ఇసుక విధానాన్ని తీసుకువచ్చి, ఉచితంగా ఇసుకను ప్రజలకు అందజేస్తామని చెప్పి, మాట తప్పిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నూతన ఇసుక విధానాన్ని తీసుకువస్తామని చెప్పి, యంత్రాలతో ఇసుకను తోడి డంపు చేసి, ఇసుకను అధిక రేటుకు అమ్ముకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా గత వైసిపి ప్రభుత్వం మాదిరిగానే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తేకుండా, బడా కంపెనీలకు లాభం చేకూర్చే విధంగానే ఇసుకను అమ్ముకుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెచ్చి, భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 2004 కి ముందు ఏ విధంగా అయితే ఇసుక క్వారీ కార్మికులు పనిచేశారో ఆ విధంగానే క్వారీ అనుమతులు ఇచ్చి, యంత్రాలతో ఇసుకను తీయడం ఆపి, కార్మికులకు పని కల్పించాలని ఆయన అన్నారు. యంత్రాలతో పని చేయించడం వలన ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు గ్రామాలలో ఇసుక క్వారీ కార్మికులు సుమారు 900 మందికి పైగా కార్మికులకు ఉపాధులు లేకుండా పోతున్నాయని మండిపడ్డారు. ట్రిబ్యునల్ కోర్టు తీర్పు ఆధారంగా భూగర్భ జలాలు ఇంకిపోకుండా, కార్మికులతోనే క్వారీలలో పని చేయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం మహాసభలో గ్రామ పరిధిలో ఉన్న ఇసుక క్వారీను తెరిపించాలని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలని, పల్లంగా ఉన్న రోడ్ల నిర్మించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. నూతన శాఖ కార్యదర్శిగా దోకిపర్తి రాజేంద్ర బాబును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, గ్రామ సిపిఎం నాయకులు దాసరి సురేష్, పోపూరి సుబ్బారావు, పోపూరి బిక్షాలు, నెమలి కంటి డేవిడ్, దోకుపర్తి దావీదు, కొలనుకొండ రాజేష్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

రథశాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : దసరా పండుగ సందర్భంగా నందిగామలో రథశాలకు శాశ్వతంగా భద్రపరిచేందుకు రూ 10 లక్షలతో శనివారం నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన చేశారు. సొంత నిధులతో నిర్మాణం గావిస్తున్న రాజా వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ కు ఎంఎల్ఏ ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. శ్రీ సుఖశ్యామల సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా రాష్ట్రం, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికీ విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: సిపిఎం రెడ్డిగూడెం మండల ఎనిమిదోవ మహాసభ బూరుగగూడెం గ్రామంలోా, కన్నెర మారయ్య నగర్ లో కామ్రేడ్ చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో తుమ్మల.వీరాస్వామి మండల కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యులతో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఉచిత ఇసుకను వెంటనే అమలు చేయాలని, రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, మామిడి పంట సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కోతులు, కుక్కల సమస్య పరిష్కారం చేయాలని, ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలనే తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు పగడాల.వీరాంజినేయులు, కోట.కళ్యాణ్, మరియు సిపిఎం మాదవరెడ్డి, కష్టారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కన్వీనర్గా నాగేశ్వరావు ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్గా జీవి నాగేశ్వరావు, కోకన్వీనర్గా మునగపాటి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్రంలో ఉన్న మూడు పద్మశాలి సంఘాల ఎన్నిక మంగళగిరి ఆర్ ఆర్ కన్వెన్షన్ లో పద్మశాలి పెద్దల సమక్షంలో నిర్వహించారు. కో కన్వీనర్లుగా భీమన పల్లి వెంకటసుబ్బయ్య, గిడుతూరి రాము, కొంకటి లక్ష్మీ నారాయణ, అంధె జగదీష్, కస్తూరి వెంకటేశ్వరరావు, బండారు బెనర్జీ బాబు, సింగరి లక్ష్మీనారాయణ, కొప్పుల రమేష్, చిలివేరు దశరథరామయ్య లను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా 18 మందిని ఎన్నుకోవడం జరి గింది. ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కమి టీలు, గ్రామ కమిటీ లేసి, ఎన్నిక ద్వారా రాష్ట్ర అధ్యక్షున్ని ఎన్ను కోవడం జరుగుతుందని కో కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

'జొన్నాదుల' పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ను బాలకృష్ణ కట్ చేశారు. టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, అన్నం నాగబాబు, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, గోసాల రాఘవ, చిమట కోటేశ్వరరావు, జంజనం వెంకట సుబ్బారావు, నందం బాబురావు, ఆకురాతి లక్ష్మణ్, బిట్రా సుబ్రమణ్యం, గుంటి నాగరాజు, వెనిగళ్ళ నవీన్, దామర్ల కోటేశ్వరరావు, రాజేష్ తదితరులు బాలకృష్ణకు అభినందనలు తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి శ్రీ అఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త కాలారి సుబ్బారావు, శ్రీమతి వసంత దంపతులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, భక్త బృందం ప్రతినిధులు అన్నపురెడ్డి రామకష్టారెడ్డి, కదం రాంబాబు, చాగంటి కృష్ణారెడ్డి, గోవాడ రవి తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో అవయవ దానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బాపట్ల నిజాం పట్నంకి చెందిన చెన్ను శ్రీనివాసరావు బైక్‌పై ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదం జరగగా తలకు గాయం జరగడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం మణిపాల్ హాస్పిటల్‌కి తరలించారు. శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు శాస్త్ర చికిత్స నిర్వహించారు. అయినప్పటికీ చికిత్సకు స్పందించకపోవడంతో వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా పరిగణించారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. అవయవదానం చేయటానికి ముందుకు వచ్చారు. అవయవదానానికి సంబంధించి జీవన్ దాన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.రాంబాబు, మణిపాల్ హాస్పిటల్ యూనిట్ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి అధ్వర్యంలో అవయవదానం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాలేయం, కిడ్నీలను మణిపాల్ హాస్పిటల్‌కు కళ్లు ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్‌కి అందజేసినట్లు తెలిపారు.

గంజాయి మత్తులో యువకులు హల్‌చల్ భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి - నందిగామ : గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు నందిగామ పట్టణంలో శనివారం రాత్రి వీరంగం సృష్టించారు. గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు రెండవ వార్డు రోడ్డులో కత్తులు తీసి పరుగులు పెట్టుకుంటూ వెళ్తూ స్థానికులను భయాందోళనకు గురిచేశారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై తిరగబడి చేయి చేసుకున్నారు. అడొచ్చిన వారిపై దాడి చేసేందుకు యత్నించారు. యువకుల వీరంగం కారణంగా జనాలు గుమిగూడడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సుమారు గంటకు పైగా యువకులు హాల్ చల్ చేసి అందరినీ హడలెత్తించారు. రెండో వార్డులో శివ షాపు, చంటి షాపు అను అభి థియేటర్ వద్ద ఉన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అర్ధరాత్రి మూడు గంటల వరకు ప్రతి రోజు మద్యం సేవిస్తూ గంజాయి మత్తులో ఉండి అల్లరిముకుల అల్లరి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, నూరు తండ్రి జానీ మరి కొంతమంది యువకులు ప్రతిరోజు గంజాయి సేవిస్తూ అల్లరికి పాల్పడుతూ ఉంటారు. శనివారం దసరా సందర్భంగా గంజాయి మత్తు పానీయాలు సేవించి కత్తులు తీసుకొని హల్చల్ చేస్తున్న యువకులు రెండో వార్డ్‌లో నివసిస్తున్న కొంతమంది వ్యక్తులపై దాడికి ప్రయత్నించారు. దాడికి గురైన వ్యక్తులు, భయభ్రాంతులకు గురైనా వ్యక్తులు నందిగామ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారు. కేసు నమోదు అయిన తర్వాత పోలీసులు ఆ ప్రాంతానికి రాగా వారిని చూసి గంజాయి మత్తులో ఉన్న యువకులు పరుగులు పెట్టారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి- నందిగామ

చింతలపాడు గ్రామంలో లో జిల్లా పరిషత్ స్కూల్ లో 1993-96 ఎస్.ఎస్.సి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో పలు ప్రదేశాలలో స్థిరపడినవారు తమ కుటుంబ సమేతంగా అందరూ కలుసుకొని చదువుకున్న చిన్ననాటి గత స్మృతులు గుర్తుచేసుకొని ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కున్నారు. ఈ కలయికలో తమతో పాటు చదువుకున్న కొంత మంది స్నేహితులు చనిపోవడం చాలా బాధాకరమని వాళ్లని స్మరించుకోవడం జరిగింది.1993 -96 లో టీచర్ గా పని చేసిన బొందలపాటి అప్పారావు, జూలూరు చంద్ర మౌలేశ్వరరావు ,జంధ్యాల రామస్వామి శాస్త్రి, రాజ బాలమ్మ, జంధ్యాల రాజ్యలక్ష్మి లను ఘనంగా సన్మానించారు.

తల్లిదండ్రుల చెంతకు బాలుడు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో ముగిసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాల అనంతరం భవానీలు రావడంతో సిపి పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ రోజు సీతమ్మ వారి పాదాలు వద్ద ఆర్.ఐ సూర్యభాస్కర రావు ఆయన సిబ్బందితో బందోబస్త్ నిర్వహిస్తున్న సమయంలో ఒక బాలుడు వాళ్ళ కుటుంబ సభ్యుల వద్ద నుండి తప్పిపోయి ఏడుస్తూ తిరగడాన్ని గమనించారు. ఆర్ఐ వెంటనే బాబుని దగ్గరకు తీసుకుని పాలు బిస్కెట్స్ లను ఇచ్చి బాబు వివరాలను అడుగగా వాళ్ళది కాకినాడ అని తెలియజేయగా వెంటనే సదరు సమాచారాన్ని మైక్ సమాచార కేంద్రానికి తెలియజేసి మైక్ ద్వారా ప్రచారం చేయించారు. దీంతో కొద్దీ సేపటికి బాలుడి కుటుంబ సభ్యులు ఆర్.ఐ. వద్దకు చేరుకోగా ఆర్.ఐ బాలుడిని వారికి అప్పగించారు. బాలుడిని అప్పగించిన సిబ్బందిని సిపి రాజశేఖర బాబు అభినందించారు.

బాలుడిని అప్పగిస్తున్న దృశ్యం

జమ్మవరం విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి - నందిగామ, వీరులపాడు :

జమ్మవరం గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నంద్రు వీరయ్య శనివారం రాత్రి 10 గంటల సమ యంలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. వీరులపాడు మండల తహశీల్దార్ హుస్సేన్ ఆదివారం సంతాపం తెలిపారు. వీరయ్య కు భార్య ముగ్గురు పిల్లలున్నారు. వీరయ్య మృతికి తహశీల్దారు హుస్సేన్, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

పవిత్ర యూనిక్ సిల్వర్ జ్యుయలరీ షోరూమ్ ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పవిత్ర యునిక్ సిల్వర్ జ్యుయలరీ షోరూమ్‌ను భాగ్యశ్రీ బోర్సే లాంచనంగా ప్రారంభించారు. బంగారు ఆభరణాలకు ధీటుగా వెండితో తయారు చేసిన వినూత్న ఆభరణాలను అందించేందుకు పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువలరీ షోరూమ్ ను విజయవాడ ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే అన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన ఈ షో రూమ్‌ను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. షో రూమ్‌లో ఏర్పాటుచేసిన వివిధ రకాల సిల్వర్ మోడల్స్‌ను పరిశీలించి వాటిని ఎలా తయారు చేస్తారని అంశాలను షోరూమ్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినూత్న డిజైన్లను ధరించి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెండితో తయారుచేసిన వివిధ రకాల ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయన్నారు. బంగారానికి పోటీగా వెండిలో కూడా వివిధ రకాల డిజైన్స్ ఉన్నాయన్నారు. విజయవాడ నగర ప్రజలు పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువెలరీ షోరూంకు విచ్చేసి ఇక్కడ లభించే వెండి వజ్రాభరణాలను వీక్షించాలని ఆమె కోరారు...

అనంతరం షోరూం నిర్వాహకులు కొల్లిపర రాజేష్ మాట్లాడుతూ వెండి ఆభరణాల విక్రయాలలో తమకు ఎంతో అనుభవం ఉందని విజయవాడ నగర ప్రజల అభిరుచులకు అనుగుణంగా పవిత్ర యునిక్ సిల్వర్ జ్యువలరీ షోరూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు తమ షోరూమ్ కు విచ్చేసి ఇక్కడ లభించే సిల్వర్ జువెలరీ ఆభరణాలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు సాయి మెహర్, కిషోర్, రఘురామ్ పాల్గొన్నారు

మాయమవుతున్న మధుర ఫలం

కాలుష్యంతో కనపడని సీతాఫలం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:

కొండపల్లి పేరు వినగానే గుర్తుకు వచ్చేవి కొండపల్లి బొమ్మ మరియు కొండపల్లి సీతాఫలం. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీతాఫలం నేడు దాదాపుగా కనుమరుగయ్యింది. రుచిలోను, ఆరోగ్యాన్ని అందించడంలోనూ మేటి అయిన కమనీయఫలం సీతాఫలం అని చెప్పవచ్చు. పేదవాడి యాపిల్ గా పేరుగాంచిన సీతాఫలం ముఖ్యంగా కొండపల్లి సీతాఫలం పేరుగాంచింది. సీతాఫలంలో విటమిన్ ఏ విటమిన్ బి 6 విటమిన్ సి మరియు జింక్ కాపర్ లాంటి పోషకాలు అనేకం ఉన్నాయి. ఈ ఫలం ఆరోగ్య ప్రదాయిని అనుటలో ఎటువంటి సందేహము లేదు. ఎందుకంటే రక్తహీనతను తగ్గించడంలోనూ చర్మవ్యాధులను తగ్గించడంలోనూ క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలోనూ మెదడు కార్యకలాపాలు పనితీరును మెరుగుపరచడంలోనూ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించడంలోనూ జీర్ణ క్రియ రోగ నిరోధక వ్యవస్థని బలపరచడానికి, ఎముకల ఆరోగ్యానికి, గాయాలు తొందరగా మానడానికి, ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడానికి ఉపకరించే ఔషధ ఫలం ఎన్నో ఔషధాలను అందించే కొండపల్లి కొండలలో కాన రాకుండా పోయింది. చెట్టు ఆకు దగ్గర నుంచి పండు వరకు ఎన్నో ఔషధ గుణాలను మనకి అందించే ఈ ఫలం కొండపల్లి కొండలలో కనిపించకపోవడం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండపల్లి సీతాఫలం మంచి రుచిని ఆరోగ్యాన్ని అందిస్తుందని ఇప్పటికీ స్థానికులు నమ్ముతారు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన సీతా ఫలాలను కొండపల్లి సీతా ఫలాలు గా పేరు మార్చి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పురుషులందు పుణ్య పురుషులు వేరయ అన్నట్లుగా సీతాఫలం రుచు లందు కొండపల్లి సీతాఫలం రుచి వేరయ్య అని చెప్పవచ్చు. ఎంతటి ప్రాధాన్యత ఉన్న కొండపల్లి సీతాఫలం అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలన, కొండపల్లి పరిసర ప్రాంతాలోని కాలుష్యం మూలాన క్రమంగా కనుమరుగైపోయినాయి. ఇంతటి ఔషధ గుణాలు కలిగిన ఈ సీతాఫలం చెట్లని అడవిలో పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకుని కొండపల్లి సీతాఫలానికి పూర్వ వైభవం వచ్చే విధంగా ఎక్కువ చెట్లను పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

అమ్మకాలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి

వలీ స్థానిక పండ్ల వ్యాపారి

గతంలో కొండపల్లి అడవి నుంచి రోజుకి 120 నుంచి 200 గంపలు కొండపల్లి మార్కెట్లో సీతాఫలాలు అమ్ముడు పోయేవని, క్రమంగా ఈ సంఖ్య తగ్గుతూ వచ్చి ఇప్పుడు కనుమరుగైందని తెలియజేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రాంతంలోని సిద్దిపేట జనగామ నిజామాబాద్ గౌరవరం మహబూబ్ నగర్ అడవుల నుంచి గంప కాయలను రూ.200 నుంచి రూ.300లకు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఇది కొండపల్లి కాయగా చెబుతూ సైజును బట్టి డజను రూ.100 నుండి రూ.200 వ్యాపారులు అమ్ముతున్నారు. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

అటవీ శాఖ అధికారులు చొరవ తీసుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టి సీతాఫలం అడవులను పూర్వం వలే పోషణ అందించినట్లయితే మళ్లీ సీతాఫలం తోటలు కొండపల్లిలో దర్శనమిస్తాయని స్థానికులు చెప్తున్నారు. గతంలో కొండపల్లి అడవిలో సీతాఫలాలు ఇతర కాయలు తింటూ జీవించే కోతులకు తినడానికి తిండి లేక కొండపల్లి పరిసర గ్రామాల్లోకి, జనవాసాల మధ్య చిరుగాడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం వల్ల నాశనం అవుతున్న సీతాఫలం చెట్లను పరిరక్షించాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.